


వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సభలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మండలి డిప్యూటీ చైర్మన్ ప్రకాశ్, ఎమ్మెల్యే అరూరి రమేశ్, ఎంపీ దయాకర్, దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి, మేయర్ సుధారాణి, కుడా చైర్మన్ సుందర్‌రాజ్

# అభివృద్ధి, సంక్షేమ ఉత్సవం

**మంత్రి కేటీఆర్ ఆధ్వర్యాన ప్రగతి జాతర**

- నగరంలో రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన
- వరంగల్ ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాల్లో వేలాది మందికి సంక్షేమ ఫలాల అందజేత
- దూపకుంటలో పేదల డబుల్ బెడ్‌రూం ఇండ్లు, మడికొండలో క్వాడ్రంట్ టెక్నాలజీస్ ప్రారంభం
- పబ్లిక్ గార్డెన్‌లో ఐటీ టవర్, హనుమకొండ బస్టాండ్ పనులకు శ్రీకారం
- వరద ముంపు నివారణ పనులకు శంకుస్థాపన
- ఉదయం నుంచి సాయంత్రం వరకు అలుపెరుగకుండా రామన్న పర్యటన

వరంగల్, అక్టోబర్ 6 : రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ ఆధ్వర్యాన ఓరుగల్లు మహానగరంలో శుక్రవారం అభివృద్ధి, సంక్షేమ ఉత్సవం కొనసాగింది. నగరంలో రూ.వెయ్యి కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు అమాత్యుడు రామన్న చేతులమీదుగా ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు జాతరను తలపించాయి. మరోవైపు సభావేదికలపై వరంగల్ వెస్ట్, ఈస్ట్ నియోజకవర్గాల పరిధిలో వేలాది మందికి వివిధ సంక్షేమ పథకాల ఫలాలను అందించగా లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో కలిసి మంత్రి కేటీఆర్ ప్రగతి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేయడంతో పాటు బహిరంగ సభ, సంక్షేమ సభలో పాల్గొన్నారు.



మడికొండలో క్వాడ్రంట్ టెక్నాలజీస్‌ని ప్రారంభించిన మంత్రి కేటీఆర్‌తో కంపెనీ సీఈఓ వంశీరెడ్డి, తదితరులు

### క్షణం తీరిక లేకుండా..

ఉదయం 10.40గంటలకు హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో హెలీకాప్టర్ దిగిన మంత్రి కేటీఆర్, సాయంత్రం వరకు క్షణం తీరికలేకుండా నగరంలో పర్యటించారు. వరద ముంపు శాశ్వత నివారణ పనులకు శంకుస్థాపన చేశారు. పేదల డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంభించారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో పాటు సభల్లో బీఆర్‌ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

### ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

మంత్రి కేటీఆర్ పర్యటన అంతా ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. స్థానిక నాయకులను పలుకరిస్తూ ముందుకు వెళ్లిన కేటీఆర్, ప్రతి ఒక్కరినీ ఉత్సాహపరుస్తూ కార్యక్రమాలను కొనసాగించారు. సంక్షేమ ఫలాలు అందుకున్న లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడారు.

### పేదలకు సంక్షేమ ఫలాలు

పశ్చిమ నియోజకవర్గంలో ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ ప్రారంభం అనంతరం మంత్రి కేటీఆర్ బీసీ, మైనార్టీ బంధు ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందించారు. దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఖిలా వరంగల్ గ్రౌండ్‌లో జరిగిన వరంగల్ తూర్పు నియోజకవర్గ సంక్షేమ సభలో 15వేల మందికిపైగా వివిధ పథకాల లబ్ధిదారులకు సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.



హనుమకొండలో ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, చీఫ్ విప్ వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే అరూరి రమేశ్



హనుమకొండలో ముస్లింలకు చెక్కులు అందజేస్తున్న మంత్రి కేటీఆర్

## పర్యటన సాగింది ఇలా..

- 10.40 గంటలకు హెలీకాప్టర్ ద్వారా ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల మైదానానికి మంత్రి కేటీఆర్ చేరుకున్నారు
- 11.00 గంటలకు బంధం చెరువు వద్ద రూ.26.13 కోట్లతో నిర్మించిన 15 ఎంఎల్‌డీ సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అక్కడే రూ.13లక్షలతో కట్టిన బస్తీ దవాఖానను ప్రారంభించారు.
- 11.15 గంటలకు రూ.30లక్షలతో అభివృద్ధి చేసిన నిట్ జంక్షన్‌ను ప్రారంభించారు.
- 11.30 గంటలకు మడికొండ ఐటీ పార్క్‌లో క్వాడ్రంట్ ఐటీ కంపెనీని ప్రారంభించి సభలో ప్రసంగించారు. సుమారు గంట పాటు ఐటీ కంపెనీ కార్యక్రమంలో పాల్గొని సిబ్బందితో ముచ్చటించారు.
- మధ్యాహ్నం 1గంటకు హయగ్రీవాచారి మైదానంలో జరిగిన పశ్చిమ నియోజకవర్గ బీఆర్‌ఎస్ బహిరంగ సభలో పార్టీ శ్రేణులనుద్దేశించి ప్రసంగించారు.
- 2గంటలకు హనుమకొండలో రూ.83 కోట్లతో నిర్మించే బస్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు.
- 2.30 గంటలకు రూ.10కోట్లతో నిర్మించిన ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌ను ప్రారంభించారు. అక్కడే కార్మిక భవన్, క్రిస్టియన్ భవన్, ఐటీ టవర్‌లకు శంకుస్థాపన చేశారు.
- రూ.58కోట్ల కుడా నిధులతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు, రూ.100 కోట్ల టీఎస్ఐఐసీ నిధులతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. దివ్యాంగులకు వీల్ చైర్స్ అందించారు.
- 2.50 గంటలకు రూ.30లక్షల సుందరీకరించిన అలంకార్ జంక్షన్‌ను ప్రారంభించారు.
- 3 గంటలకు పోతన నగర్‌లో రూ.8కోట్లతో నిర్మించిన సెకండ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను ప్రారంభించారు.
- 3.05 గంటలకు పోతననగర్‌లో రూ.3.50కోట్లతో నిర్మించిన ల్యాండ్రోమార్ట్‌ను ప్రారంభించారు.
- 3.15 గంటలకు భద్రకాళీ అర్చిగేట్ వద్ద రూ.322కోట్లతో ఐదు పనుల శిలాఫలకాలను ఆవిష్కరించారు. రూ.250 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో వరద ముంపు శాశ్వత నివారణ పనులకు శం కుస్థాపన చేశారు. రూ.77కోట్ల స్మార్ట్‌సిటీ నిధులతో భద్రకాళీ బండ్‌పై సస్పెన్షన్ బ్రిడ్జి, బండ్‌పై ఫౌంటెయిన్, ప్లానిటోరియం పునరుద్ధరణ, మ్యూజికల్ గార్డెన్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు.
- 3.25 గంటలకు రూ.2కోట్ల స్మార్ట్‌సిటీ నిధులతో అభివృద్ధి చేసిన స్మార్ట్ లైబ్రరీని ప్రారంభించారు.
- 3,30 గంటలకు రూ.2.50కోట్లతో నిర్మించిన పోలీస్ భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు.
- 3.35 గంటలకు రూ.5.50 కోట్ల ఆర్‌అండ్‌బీ నిధులతో నిర్మించే మున్నూరుకాపు సంఘం భవనానికి శంకుస్థాపన చేశారు.
- 4.25గంటలకు రూ.6కోట్లతో నిర్మించిన కేసీఆర్ భవన్ (రజక భవన్)ను ప్రారంభించారు. ఇక్కడే రూ.3.50కోట్లతో ల్యాండ్రోమార్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.
- 4. 40 గంటలకు దూపకుంటలో రూ.121కోట్లతో నిర్మించిన 2200 డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయాన్ని ప్రారంభించారు.
- 4.45 గంటలకు రూ.158 కోట్ల ఇరిగేషన్ నిధులతో స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.
- సాయంత్రం 5 గంటలకు ఖిలావరంగల్ గ్రౌండ్‌లో నిర్వహించిన సంక్షేమ సభలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించారు. అనంతరం చాంబర్ ఆఫ్ కామర్స్ భవన్‌లో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో సమావేశమయ్యారు.



వరంగల్‌లో కళాకారులతో కలిసి మధుప్రియ ఆటాపాట

- ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాల్లో సభలకు పోటెత్తిన పార్టీ శ్రేణులు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు
- ఉత్సాహంగా తరలివచ్చిన ప్రజలు
- గులాబీ కార్యకర్తల్లో నూతనోత్తేజం నింపిన రామన్న
- రెండు సభల విజయవంతం.. కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల హర్షం
- ఆటపాటలతో అలరించిన ఏపూరి సోమన్న, మధుప్రియ



# బీఆర్‌ఎస్‌లో కేటీఆర్ జోష్

హనుమకొండ/ఖిలావరంగల్, అక్టోబర్ 6 : నగరంలో మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్‌ఎస్ బహిరంగసభ, సంక్షేమ పథకాల లబ్ధిదారుల సభకు విజయవంతం కావడంతో గులాబీ శ్రేణుల్లో నయా జోష్ నెలకొంది. హనుమకొండ బాలసముద్రంలోని హయగ్రీవాచారి మైదానంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ సభకు కార్యకర్తలు పోటెత్తారు. అన్ని డివిజన్ల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ శ్రేణులు హాజరయ్యారు. డప్పుచప్పుళ్లతో ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అనుకున్నదానికంటే ఎక్కువ మంది తరలివచ్చినా ఎక్కడా ఇబ్బందులు రాకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. జనాన్ని చూసిన మంత్రి కేటీఆర్, చీఫ్‌విప్ దాస్యం సంతోషం వ్యక్తం చేశారు. రామన్న తన ప్రసంగంతో గులాబీ సైనికులు, ప్రజల్లో ఉత్తేజం నింపారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు ఏపూరి సోమన్న తన ఆటపాటలతో సభికులకు ఆకట్టుకున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం ఖిలావరంగల్‌లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో జరిగిన సంక్షేమ సభకు లబ్ధిదారులు 60వేలకు పైగా తరలివచ్చారు. మహిళలు కోలాటం, డప్పు వాయిద్యాలతో ర్యాలీగా చేరుకున్నారు. వివిధ సంక్షేమ పథకాలతో లబ్ధిదారులు తమ కులవృత్తుల పరికరాలతో తరలివచ్చి కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. మున్నూరుకాపులు నాగళ్లతో, యాదవులు డప్పు డోలు వాయిద్యాలు మోగిస్తూ వచ్చిన తీరు ఆకట్టుకుంది. పలు డివిజన్ల కార్పొరేటర్లు ర్యాలీగా తరలివచ్చారు. సభలో సింగర్ మధుప్రియ, కళాకారులు ఆటపాటలతో అలరించారు.

వరంగల్ తూర్పు సభకు భారీగా తరలివచ్చిన జనం





వరంగల్ తూర్పు సభలో సిక్కుల ఆనందోత్సాహం



హనుమకొండలో చీఫ్ విప్ దాస్యంతో కలిసి లబ్ధిదారులకు 'గృహలక్ష్మీ' ప్రొసీడింగ్ కాపీలు అందజేస్తున్న మంత్రి కేటీఆర్

నిట్ జంక్షన్‌లో వాటర్ ఫౌంటేన్ ప్రారంభిస్తున్న మంత్రులు కేటీఆర్, ఎర్రబెల్లి





ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో హెలీకాప్టర్ దిగుతున్న మంత్రి కేటీఆర్



పద్మాక్షిరోడ్‌లో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి కేసీఆర్ భవన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్



హనుమకొండలో పాట పాడుతున్న ఏపూరి సోమన్న



హనుమకొండలో తనకు వాహనం అందజేసిన మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు చెబుతున్న దివ్యాంగుడు